ఆంధ్రజ్యోతి

andhrajyothy.com

బుధవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 36.4 । కనిష్ఠం 22.2



కామారెడ్డి
జిల్లా వార్తలు

గురువారం 7 మార్చి 2024

సాగర్ నీటిని సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే

బాన్సువాడ టౌన్, మార్చి 6: నిజాంసాగర్ ప్రాజెక్టు నీరు బుధవారం సాయంత్రం నుంచి విడుదల చేస్తున్నామని, నీటి ఆయకట్టు రైతులు సద్విని యోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సాగర్ ఆయకట్టు పరిధిలోని రైతుల విజ్ఞప్తి మేరకు నీటి విడుదల చేస్తున్నట్లు చె ప్పారు. షెడ్యూల్ ప్రకారం మార్చి 10న నీటి విడుదల ఉన్నా, ఎండలు ఎ క్కువగా ఉండి పొలాలు ఎండిపోతున్న నేపథ్యంలో ముందస్తుగా నీటిని వి డుదల చేయాలని రైతులు కోరారని, ఈ మేరకు నీటిని విడుదల చేస్తున్న ట్లు తెలిపారు. నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇందిరమ్మ ఇండ్లు

ఇల్లు లేని వారికి
ఇంటి స్థలం &
₹5 లక్షలు
ఉద్యమకారులకు
250 చ.గ. ఇంటి స్థలం



- ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సర్కార్ శ్రీకారం
- 11న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తామన్న సీఎం రేవంత్
- స్థలం ఉన్న నిరుపేదలకు ప్రాధాన్యత ఇవ్వనున్న ప్రభుత్వం
- దరఖాస్తుదారుల్లో హర్షాతిరేకాలు
- జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు 2.45 లక్షల దరఖాస్తులు
- నియోజకవర్గానికి 3,500 ఇళ్లు కేటాయిస్తామన్న ప్రభుత్వం
- నాలుగు నియోజకవర్గాలకు 14వేల ఇళ్లు వచ్చే అవకాశం
- సర్కారు ప్రకటనతో గృహనిర్మాణ సిబ్బందిలో ఆశలు



సొంతింటి కల నెరవేరేనా?

కామారెడ్డి, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వంలో అయినా తమ సొంతింటి కల నెరవేరుతుందని ఇళ్ల లేని నిరుపేదలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారెం టీలలో మరో గ్యారెంటీ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఈనెల 11 న ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రకటించడంతో అర్హులలో ఆశలు రేకెత్తుతున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి మార్గదర్శకాలను విడుదల చేయాలని తాజా గా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. ఇంటి నిర్మా ణానికి రూ.5లక్షల ఆర్థిక సహాయం చేయడంతో పాటు స్థలం లేనివారికి జాగా కూడా ఇవ్వనుంది. నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున మంజూ రు చేయనుండగా జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు 14 వేల ఇళ్లు వచ్చే అవకాశం ఉంది.

గత కాంగ్రెస్ హయాంలో విజయవంతంగా..

తెలంగాణ రాకముందు ఉమ్మడి ఆంధ్రరాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో 2006లో ఇందిరమ్మ గృహ ర్మాణ పథకం అమలులోకి తెచ్చి నిరుపేదలకు పక్క ఇళ్లు నిర్మించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఆ సమయంలో సుమారు 4 లక్షల వరకు ఇళ్లు మంజూరుచేయగా దాదాపు 3లక్షల ఇళ్ల ను పూర్తిచేసినట్లు రికార్డులు చెబుతున్నాయి. ఇక 2014లో స్వరాష్ట్రం ఏర్ప డ్డాక బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఇందిరమ్మ ఇళ్ల పథకం స్థానంలో 2015లో డబుల్‌బెడ్ రూం ఇండ్ల పథకాన్ని తెచ్చింది. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5.40 లక్షలు ఇవ్వాలని నిర్ణయించింది. కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాలకు మొత్తం 10,754 ఇళ్లను మంజూరుచేసింది. అయితే ఇళ్ల నిర్మాణం అన్నిచో ట్లా నత్తనడకనే సాగాయి. కేవలం బాన్సువాడ, కామారెడ్డి నియోజకవ ర్గాల్లో మాత్రమే కొన్ని డబుల్‌బెడ్‌రూం ఇళ్లను పేదలకు అందజేశారు. ఇక 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు ఇళ్లు లేని నిరుపేదల సొంత జాగా ను కలిగి ఉంటే రూ.3లక్షల వరకు సహాయం అందిస్తామని గృహలక్ష్మీ పథకం తెచ్చింది. జిల్లాలో భారీగా దరఖాస్తులు స్వీకరించి విచారణ చేసి కొందరు లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ సైతం అందించారు.

గృహ నిర్మాణ సిబ్బందిలో ఆశలు

బీఆర్‌ఎస్ ప్రభుత్వం 2014లో హౌసింగ్‌శాఖను పూర్తిగా రద్దు చేసి అధికారులు, ఉద్యోగులను ఆర్‌అండ్‌బీ శాఖలో విలీనం చేసింది. మరికొందరిని ఇతరశాఖలకు పంపింది. గతంలో అన్ని మండలాల్లో గృహ నిర్మాణ శాఖ పరిధిలో ఏఈల కార్యాలయాలు ఉండగా నియోజకవర్గానికి ఒకరు చొప్పున డీఈలు, రెవెన్యూ డివిజన్‌లకు ఒక్కొక్కరు చొప్పున ఈఈలు, జిల్లా స్థాయిలో గృహ నిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఒకరు ఉండేవారు. ప్రధాన పట్టణాల్లో పట్టణ ఏఈలు, డీఈలు సైతం ఉండేవారు. మండలానికి నలుగురు, ఐదుగురు చొప్పున వర్క్ ఇన్‌స్పెక్టర్‌లు, కంప్యూటర్ ఆపరేటర్‌లు ఉండేవారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం పునరుద్ధరిస్తుండడంతో గతంలో పనిచేసిన సిబ్బందిలో కూడా ఆశలు చిగురిస్తున్నాయి. తమకు అనుభవం ఉన్నందున పథకాన్ని సమర్థవంతంగా అమలుచేయగలమనే భావన వారిలో వ్యక్తం అవుతోంది.



ప్రజాపాలనలో 2.45 లక్షల అర్జీలు

రాష్ట్రంలో కొత్తగా అధికారం చేపట్టిన వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వం గతంలో ఆ ప్రభుత్వ హయంలో విజయవంతంగా అమలుచేసిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తిరిగి పునరు ద్ధరించాలని నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో గత జనవరిలో ప్రజాపాలన గ్రామసభల్లో అర్హులనుంచి ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులను కూడా స్వీకరించింది. జిల్లా వ్యాప్తంగా 2,45,541 ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలన దరఖాస్తులు వచ్చాయి. కాగా ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన గృహనిర్మాణ శాఖకు ఇందిర మ్మ ఇళ్ల అమలు బాధ్యతను అప్పగించింది.

నియోజకవర్గానికి 3500 ఇళ్లు..

జిల్లాలో ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడుత కింద మంజూరు చేయనుంది. ఈ లెక్కన కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాలలోని మొత్తం 14వేల ఇళ్ల వరకు వచ్చే అవకాశం ఉంది. స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు మంజూరు చేయనున్నారు. అయితే స్థలం లేని వారికి జాగా ఇవ్వనున్నారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల పథకంపై ప్రభుత్వం మార్గద ర్శకాలను విడుదల చేయనుంది. ప్రజాపాలన దరఖాస్తులు, రేషన్‌కార్డు ఆధారంగా లబ్ధిదారులను ఎంపికచేయనున్నట్లు తెలుస్తోంది.

బాన్సువాడలో కలుషిత నీరే.. తాగునీరు!



- పట్టణంలోని చింతల్ నాగారం శివారులో ఫిల్టర్ బెడ్‌లో నిండా పాకురే..
- అలాగే ప్రజలకు సరాఫరా అవుతున్న వైనం
- తరుచూ రోగాల బారిన పడుతున్న కాలనీ ప్రజలు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు



ఫిల్టర్ బెడ్‌లో పాకురు పట్టిన నీరు దర్శనమిస్తున్న దృశ్యం



ఫిల్టర్ బెడ్‌లో క్యూరింగ్ చేయక వదిలేసిన దృశ్యం

బాన్సువాడ, మార్చి 6: అధికారుల నిర్లక్ష్యంతో పలు కాలనీల్లో కలుషిత నీరే తాగునీరుగా సరఫరా అవుతోం ది. ఫలితంగా పట్టణంలోని పలు కాలనీల్లో ప్రజలు తరుచూ రోగాల బారిన పడుతున్నారు. బాన్సువాడ పట్టణంలోని చింతల్ నాగారం శివారులోని ఫిల్టర్ బెడ్ ద్వారా మున్సిపల్ అధికారులు పట్టణప్రజలకు స్వచ్ఛ మైన తాగునీరు స రాఫరా చేయాల్సి ఉన్నప్పటికీ పాకు రు పట్టిన కలుషిత నీటిని విడుదల చేస్తుండడంపై పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వాలు, జిల్లా ఉన్న తాధికారి ఎండకాలం దృష్ట్యా ప్రజలకు తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని, స్వచ్ఛ మైన తాగునీరు అందించేలా అధికా రులు, పాలక వర్గ సభ్యులు సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీచేసినా బాన్సువాడలో అధికారు లకు ఏ మాత్రం పట్టడం లేదు. బాన్సువాడ పట్టణ పరిధిలో సుమారు 50వేల మంది జనా భాకు మున్సిపల్ అధికారులు, పాలకవర్గ సభ్యు లు, తాగునీరు అందించాలని ఉంది. ఇదిలా ఉండ గా పట్టణ ప్రజలకు తాగునీటిని అందించే ఫిల్టర్ బెడ్‌లో ఏళ్ల తరబడి ఇసుకను ఫిల్టర్ చేయకపోవ డంతో ప్రజలకు సరఫరా చేసే తాగునీరు పాకురు పట్టి కలుషితంగా మారింది. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేక ఇటువంటి ఘటనలు చోటుచేసుకుంటు న్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. బాన్సువాడ పట్టణ శివారులోని డబుల్ బెడ్ రూం కాలనీతో పాటు పలు కాలనీలకు ఈ పిల్టర్ ద్వారా సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం ఫిల్టర్ బెడ్‌లో ఉన్న కలుషిత నీటినే తాగునీటికి సరఫరా చేయడంతో పట్టణ వాసు లు జ్వరాలు, రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు, పాలకవర్గ సభ్యులు చర్యలు తీసుకుని పట్ట ణ వాసులకు స్వచ్ఛమైన నీటిని అందించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ ఫీజును ప్రభుత్వమే భరించాలి

- మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్
- మున్సిపాలిటీ ఎదుట బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ధర్నా



ధర్నాలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

కామారెడ్డి టౌన్, మార్చి6: ఎల్‌ఆర్‌ఎస్‌కు ద రఖాస్తు చేసుకున్న పేద, మధ్యతరగతి ప్రజల పై భారం పడకుండా ఎల్‌ఆర్‌ఎస్‌కు అయ్యే ఫీజును ప్రభుత్వమే భరించాలని మాజీ ఎమ్మె ల్యే గంపగోవర్ధన్ అన్నారు. బుధవారం మున్సి పాలిటీ భవనం వద్ద గల మహనీయులు వి గ్రహాల ఎదుట బీఆర్‌ఎస్ నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ అమలుకాని హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెల ల్లో ప్రజలకు చేసేందేమీ లేదని విమర్శించారు. అధికారంలోకి రాగానే రైతులకు రుణ మాఫీ చేస్తామన్నారని, ఆ విషయం పూర్తిగా విస్మరిం చారని అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులకు రెండు పంటలకు ఎలాంటి నిబంధనలు లేకుండా రైతుబ ంధు పేరిట పెట్టుబడి రూ.10వేలు అందేందని, ఇప్పుడు మూడు ఎకరాల లోపు ఉన్నవారికి తప్ప మిగిలిన వారికి అంది న దాఖలాలు లేవని అన్నారు. ఇక పంటల వద్ద కరెంటు కోతలు రైతులు ఎదుర్కొంటూనే ఉన్నారని అన్నారు. మహిళలకు పెన్షన్ రూ.4 వేలు పెంచుతామని హామీ ఇచ్చి అమలు చే యడంలేదని అన్నారు. అధికారంలోకి రాకము ందు ఎల్‌ఆర్‌ఎస్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ఎల్‌ఆర్ ఎస్‌ను ఉచితంగా అమలుచేయాలని, కోమటి రెడ్డి వెంకటరెడ్డి అయితే ఏకంగా హైకోర్టును ఆశ్రయించాడని, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఒక్కపై సా చెల్లించవద్దని పేర్కొన్నారని గుర్తుచేశారు. ఇప్పుడు అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పేద, మధ్యతరగతి ప్రజల గురించి ఎందుకు ఆలోచి ంచడం లేదని ప్రశ్నించారు. ప్రస్తుతం 25లక్షల 44వేల మంది ఎల్‌ఆర్‌ఎస్ రెగ్యులరైజేషన్‌కు దరఖాస్తు చేయగా వారి వద్ద రూ.25వేల కోట్ల పైనే వసూలు చేసేందుకు సిద్ధమయ్యారని అన్నారు. కామారెడ్డిలో మున్సిపాలిటీకి 17500 దర ఖాస్తులు వచ్చాయని అన్నారు. కార్యక్రమ ంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజిబొద్దిన్, మున్సిపల్ చైర్‌పర్సన్ నిట్టుజాహ్నవి, జడ్పీవైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్, ఇంద్రసేనారెడ్డి, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు గెరిగంటి లక్ష్మీనారాయణ, మాసుల లక్ష్మీనారాయణ, స్థా నిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదిత రులు పాల్గొన్నారు.



పీఎస్ వద్ద ఎస్పీ సింధూ శర్మ

బీర్కూర్ పీఎస్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

బీర్కూర్, మార్చి6: బీర్కూర్ పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ సిం ధూశర్మ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు కేసు ల రికార్డులను పరిశీలించారు. మండలంలో సమస్యాత్మక గ్రామాలను గుర్తించాలని, పోలీసులు అప్రమత్తంగా ఉండా లని ఎస్పీ ఆదేశించారు. ఆమెవెంట సీఐ సత్యనారాయణ గౌడ్, ఎస్సై రాజశేఖర్, పోలీసు సిబ్బంది ఉన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు

- జీజీహెచ్‌లో కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మిక పర్యటన
- వైద్య సిబ్బంది పనితీరుపై ఆగ్రహం
- పద్ధతి మార్చుకోవాలని హెచ్చరికలు
- ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడి

కామారెడ్డి టౌన్, మార్చి6: విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ హెచ్చరించారు. కామారెడ్డి జీజీహెచ్ (గవర్నమెంట్ జనరల్ హాస్పి టల్)లో కలెక్టర్ జితేష్ వి.పాటిల్ బుధవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఉదయం 7గంటలకే ఆసుపత్రికి వచ్చి ప్రతీ విభాగంలో సుమారు 2గంటలపాటు పరిశీలించారు. ఆసుపత్రిలోని ప్రతి అంశాన్ని కులకుశంగా వైద్యఅధికారులతో చర్చించారు. ముఖ్య ంగా పేషంట్ కేర్‌టేకర్‌లకు వెయిటింగ్ హాల్, ఆసుపత్రి పరిసరాలలో శానిటేషన్ నిర్వహణ, భవనంలో అక్కడక్కడ ఉన్న నిర్మాణ పనులు, సిబ్బంది పనితీరును ఆరాతీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ శానిటేషన్ సిబ్బంది నిత్యం పరిసరాలను శుభ్రంగా ఉంచాలని తెలిపారు. సానిటేషన్ ఏజెన్సీ పనులను నిత్యం పరిశీలిం చాలని తెలిపారు. రోగులు వ్యర్థ పదార్థాలను చెత్త డబ్బాలోనే వేయాలని, రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. మార్చురి గదిని పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు చేపట్టాలను తెలిపారు. ఆసుపత్రిలో కొందరు వైద్యుల పనితీరు మార్చుకోవాలని సేవ చేయడానికి ఇష్టంలేకపోతే ఇక్కడి నుంచి బదిలీపై వెళ్లిపోవాల ని అన్నారు. ఆసుపత్రిని సేవకు మాత్రమే ఉంచాలే తప్ప రాజకీయా లకు వేదికలుగా మార్చవద్దని హెచ్చరించారు. ఇక నుం చి ఆకస్మిక తనిఖీలు చేపడుతానని తనిఖీలలో లో పాలు కనిపించిన, సిబ్బంది పనితీరులో నిర్లక్ష్య ం వహించినట్లు తనదృష్టికి వచ్చిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసుపత్రిలో ఏమైన ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తగిన పరిష్కారం చూ పుతానని తెలిపారు. కార్యక్రమంలో ఆసు పత్రి సూపరింటెండెంట్ రాంసింగ్, డీసీ హెచ్‌ఎస్ విజయలక్ష్మీ, ఆర్‌ఎంవోలు శ్రీని వాస్ తదితరులు పాల్గొన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్



పరిసరాలను పరిశీలిస్తున్న కలెక్టర్

డిగ్రీ విద్యార్థి ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం

● వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కమిషనర్

బోధన్ రూరల్, మార్చి 6:బోధన్ పట్టణంలోని బీసీ హాస్టల్‌లో సోమవారం కామారెడ్డి జిల్లా గాంధారి మండలం తిప్పారం తండాకు చెందిన హరిప్పా బస్సీవెంకట్ (20)అనే డిగ్రీవిద్యార్థి ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కమిషనర్ ఒకప్రకటనలో తెలిపారు. వసతిగృహంలో జరిగిన సంఘటనతో తక్షణమే బీసీ వసతి గృహం వార్డెన్ స్వామిని సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. వాచ్‌మెన్ గంగాధర్‌ను విధుల నుంచి తొలగించడం జరిగిందన్నారు. వెంకట్ సోదరుడు మల్కాన్‌కు వెంటనే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సంఘటన కేవలం బీసీ వసతి గృహాలకు మాత్రమే సంబంధించిందని విద్యాశాఖతో ఈ సంఘటనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన వివరించారు. బీసీ వసతి గృహాల్లో చదువుకుంటున్న పిల్లల భద్రతకు కావాల్సిన అన్ని చర్యలను తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలోని అన్ని బీసీ వసతి గృహాల్లో చదువుకుంటున్న పిల్లలు, వారి తల్లిదండ్రులుగాని ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం ఉందన్నారు. ఇది పరీక్షల సమయం కాబట్టి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారి సంపూర్ణ భద్రత కోసం బీసీ సంక్షేమ అధికారులు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ప్రస్తుతం ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్నాయని, వీటికి ఎక్కడ ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా నిర్వహిస్తున్నామన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా మరెక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

శివరాత్రికి వేములవాడకు ప్రత్యేక బస్సులు

పెర్కిట్, మార్చి6: మహాశివరాత్రి సందర్భంగా ఆర్మూర్ నుంచి వేములవాడకు ప్రత్యేక బస్సులు నడపుతున్నట్టు డిపోమేనేజర్ ఆంజనేయులు తెలిపారు. గురువారం నుంచి శనివారం వరకు బస్సు నడుపుతున్నామని ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



మొక్కలను పరిశీలిస్తున్న ఇన్‌చార్జి పీడీ చందర్‌నాయక్

నర్సరీల్లో పండ్ల మొక్కల పెంపకం చేపట్టాలి

సదాశివనగర్, మార్చి6: గ్రామాల్లో ఏర్పాటుచేసిన నర్సరీల్లో ప్రజలకు ఉపయోగపడే పండ్ల మొక్కలను అత్యధికంగా పెంచాలని డీఆర్‌డీవో ఇన్‌చార్జి పీడీ చందర్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో నర్సరీలను సందర్శించారు. అనంతరం మండల సమాఖ్య కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి సిబ్బందికి పలు సూచనలుచేశారు. బ్యాంకు లీంకేజీ 100శాతం సాధించడం మండలానికి చేపల పెంపకం యూనిట్లు 60 పూర్తి చేయాలని, న్యూఎంటర్ ప్రైజేస్ 100 శాతం కంప్లిట్ చేయాలని, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు సిబ్బంది పూర్తిసహకారం ఉండాలని తెలిపారు. కార్యదర్శులు, క్షేత్ర సహాయకులకు గ్రామాల్లోని నర్సరీల్లో ప్రజలకు చాలా ఉపయోగపడే విధంగా పండ్ల మొక్కలు పెంచి పోషించాలని తెలిపారు. పల్లె ప్రకృతి వనాలలో మొక్కలు ఎండిపోతే పంచాయతీ కార్యదర్శులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సంతోష్‌కుమార్, ఏపీఎం రాజారెడ్డి, ఏపీవో మధునాయక్, సీసీలు పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలి

కామారెడ్డిటౌన్, మార్చి6: మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగాలని జిల్లా ప్రధాన న్యాయాధికారి శ్రీదేవి అన్నారు. బుధవారం ఆర్టీసీ డీపోలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కుటుంబసభ్యుల అవసరాలను తీరుస్తూ తమ ఉద్యోగ విధులను మహిళలు ఎంతో చాకచక్యంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అనంతరం పలువురు సిబ్బందిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో సహాయ న్యాయమూర్తి నాగమణి, డిప్యూటీ డీయంహెచ్‌వో శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

● మహిళలను గౌరవించాలి

దోమకొండ, మార్చి6: ప్రతీ మహిళను తమ ఇంటి మహిళలుగా గౌరవించాలని సఖీ కేంద్రం అధికారిణి భారతి, జడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఏదైనా ప్రమాదంలో మహిళా హెల్ప్‌లైన్‌కు 181 కాల్ చేయాలన్నారు. సమాచారం అందగానే వెంటనే అక్కడికి తమ సిబ్బందితో వాహనం అక్కడికి చేరుకుంటుందని, సలహాలు, కౌన్సిలింగ్, రక్షణ, గృహహింస, వరకట్న వేధింపులు, లైంగికహింస, ఆడపిల్లల అమ్మకం, రవాణ నివారణకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, ఏపీఎం రాజు, ఏపీవో రజని, ఐసీడీఎస్ సూపర్ వైజర్స్ నిర్మల, మాధూరి, శోభారాణి, అనసూయ, రజిత, పోషణభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై

నిజాంసాగర్, మార్చి6: సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజాంసాగర్ ఎస్సై సుధాకర్ అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ఎస్పీ సింధుశర్మ ఆదేశాల మేరకు ప్రతినెలా మొదటి బుధవారం యువత, విద్యార్థులు, మహిళలు, ప్రజలు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అపరిచితులతో బ్యాంకింగ్ వివరాలు తెలుపవద్దని, ఫేక్ కాల్స్‌లలో ఎలాంటి వివరాలను తెలుపవద్దన్నారు. ఏదైనా డబ్బులు అకౌంట్ నుంచి కట్ అయితే వెంటనే పోలీసులకు, బ్యాంకు వారికి సమాచారం అందించాలన్నారు. నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసంచేస్తున్నారని, ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎఎస్సైరాజశేఖర్, పోలీస్ సిబ్బంది శ్యాం, సాయిలు, విద్యార్థినీలు, తదితరులున్నారు.

వైస్ ఎంపీపీపై వీగిన అవిశ్వాసం

రామారెడ్డి, మార్చి 6:మండల వైస్ ఎంపీపీ రవీందర్‌రావుపై పెట్టిన అవిశ్వాసం వీగిపోయింది. కాంగ్రెస్ ఎంపీటీసీలు ఎడుగురు ఎంపీపీ నారెడ్డి దశరథ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రవీందర్‌రావుపైన అవిశ్వాసం పెట్టెందుకు సిద్ధపడి అధికారులకు వినతి పత్రాలు అందించారు.అయితే ఎంపీపీ గతంలోనే హైకోర్టు నుంచి స్టే తీసుకుని రాగా వైస్ ఎంపీపీపై అవిశ్వాసం పెట్టెందుకు సిద్ధపడ్డారు. ఆర్‌డీఓ ఆధ్వర్యంలో బుధవారం అవిశ్వాస కార్యక్రమాన్ని నిర్వహించారు.ఓటింగ్ జరిగే సమయానికి ఎంపీటీసీలు హాజరు కాకపోవడంతో అవిశ్వాసం వీగిపోయింది

ప్రజాపాలన కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నిజాంసాగర్, మార్చి6: ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా గృహజ్యోతి, మహాలక్ష్మీ పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని, అర్హత ఉండి పథకాలు రాని లబ్ధిదారులు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో గంగాధర్ కోరారు. బుధవారం నిజాంసాగర్ మండల పరిషత్తు కార్యాలయంలో ప్రజాపాలన కేంద్రాన్నిప్రారంభించిన అనంతరం మాట్లాడారు. లబ్ధిదారులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు రానిపక్షంలో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ తురబుల్ హక్, సిబ్బంది తదితరులున్నారు.



ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీవో

మహాశివరాత్రికి ముస్తాబవుతున్న ఆలయాలు



మద్నూర్‌లో ముస్తాబైన శివాలయం



ప్రాచీనకాలం నాటి 22 స్తంభాల శివాలయం

మద్నూర్, మార్చి6: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయాలు ముస్తాబవుతున్నాయి. శివరాత్రి రోజున ప్రత్యేక పూజల కోసం అతిపురాతనమైన శివాలయాలను సిద్ధం చేస్తున్నారు. మండల కేంద్రంలోని సుమారు 500 ఏళ్ల కాలం నాటి సోమ లింగాల ఆలయం, జంగమోల్ల 22 స్తంభాల శివాలయాలు ఉన్నాయి. మండల కేంద్రంలో ఉన్న 22 స్తంభాల శివాలయం నేటికీ చెక్కు చెదరకుండా ఆనాటి కళకారుల కళను గుర్తుచేస్తోంది. మహాశివరాత్రి సందర్భంగా శివాలయాలకు రంగులతో తీర్చిదిద్దుతున్నారు. జంగమోల్ల శివాలయం వద్ద ఉన్న మంచినీళ్ల బావి నుంచే మండలకేంద్రం ప్రజలు తాగునీరు తీసుకునేవారని పెద్దలు చెబుతుంటారు. నంది పెద్దదిగా ఉండి, శివ లింగం చిన్నదిగా ఉండటంతో కోరుకున్న మొక్కులు తీరుతాయని భక్తులు అధికంగా వస్తుంటారని స్థానికులు చెప్తున్నారు. మండల కేంద్రంలోని సోమ లింగాలయం, భాగన్న మఠం, సలాబత్ పూర్‌లోని శివాలయాలకు నిర్వాహకులు సిద్ధం చేశారు. సోమ లింగాల ఆలయం 500 సంవత్సరాల క్రితం ఏర్పడినట్లు భక్తులు చెబుతుంటారు. ఆలయం లోపలి నుంచి బిచ్కుంద మఠం వరకు గుహ ఉందని భక్తులు చెబుతుంటారు. ఈ ఆలయం కింది భాగంలో బావి ఉంటుంది. ఈ బావిలో అన్నికాలాల్లో నీళ్లుండటం విశేషం. ఈ ఆలయానికి దూర ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారు. శివరాత్రి సందర్భంగా ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసేందుకు ముస్తాబు చేశారు.



నర్సరీలో మొక్కలను పరిశీలిస్తున్న జడ్పీ డిప్యూటీ సీఈవో

ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించిన జడ్పీ డిప్యూటీ సీఈవో

బీబీపేట, మార్చి6: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జడ్పీ డిప్యూటీ సీఈవో భాగ్యలక్ష్మీ రికార్డులను తనిఖీ చేశారు. కార్యాలయంలో ఆర్‌టీఏ రికార్డులను, క్యాష్‌బుక్ రికార్డులను, ఉద్యోగుల అటెండెన్స్, ఉపాధిహామీ కూలీల రికార్డులను తనిఖీ చేశారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో నర్సరీలలోని మొక్కలను జాగ్రత్తగా కాపాడాలని సూచించారు. ఉపాధిహామీ పనులలో భాగంగా లబ్ధిదారులు ఎవరైనా కరెంట్, గ్యాస్ పథకాలలో లబ్ధి పొందకపోతే స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని ప్రజాపాలన కౌంటర్‌లో సమర్పించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ రికార్డులను పరిశీలించి ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీ డీవో పూర్ణచంద్రోదయ కుమార్, ఎంపీవో కృష్ణ, ఆంజనేయులు, ప్రియాంక, సతీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



కొమలంచలో బిల్లులు అందజేస్తున్న దృశ్యం

జీరో బిల్లుల అందజేత

నిజాంసాగర్ (మహ్మద్‌నగర్), మార్చి 6: మహ్మద్‌నగర్ మండలంలోని కొమలంచ గ్రామంలో బుధవారం జీరో బిల్లులను అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను వినియోగించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగభూషణం తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రతినెలా 200 యూనిట్లు ఉచితంగా ఇవ్వనున్నట్లు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖాలిక్, నారాయణ, సిద్దు, కృష్ణాగౌడ్, ట్రాన్స్‌కో అధికారులు ప్రమోద్, రామ నాయుడు, సాయి తదితరులున్నారు.

సుల్తాన్‌నగర్‌లో సీసీ రోడ్డు పనులు

నిజాంసాగర్, మార్చి 6: మండలంలోని సుల్తాన్‌నగర్‌లో బుధవారం మాజీ జడ్పీటీసీ జయ ప్రదీప్ సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. గ్రామంలో సీసీ రోడ్డు పూర్తయితే చాలా వరకు సమస్యలు తీరుతాయని, విడతల వారీగా ఉమ్మడి మండలంలోని ప్రతి గ్రామంలో సీసీ రోడ్డు పనులు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకాష్, నాయకులు ప్రజా పండరీ, షేక్ జమాల్, సాయిలు, బ్రహ్మం, అహ్మద్ హుస్సేన్, సుధా, రాము రాథోడ్, చాంద్ పాషా, తదితరులున్నారు.

రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి.పాటిల్



రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు

● కలెక్టర్ జితేష్ వి.పాటిల్

తాడ్వాయి, మార్చి 6: ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన రైతునేస్తం కార్యక్రమాన్ని ప్రతీ రైతు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ కోరారు. తాడ్వాయి మండలం ఎర్రపహాడ్ రైతువేదికలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రారంభించిన రైతునేస్తం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు సమన్వయంతో వ్యవసాయంతోపాటు అనుబంధంగా చేపలు, పాడిపశువుల పెంపకం, తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందేలా రైతులు నూతన విధానాలు అలవాటు చేసుకోవాలన్నారు. రైతునేస్తం కార్యక్ర మంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమా ర్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావులు పాల్గొని తొలివిడతలో 110 రైతు వేదికలలో రైతునేస్తం ను ప్రారంభించినట్లు తెలిపారు. దశలవారిగా రాష్ట్రంలోని 2601 రైతు వేదికలను విస్తరించడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ మంగళ, శుక్రవారంలో నిష్ణాతులైన వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులను సంప్రదించి తమ సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి భాగ్యలక్ష్మీ, మత్స్యశాక అధికారి వరదరెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ కపిల్‌రెడ్డి, ఎంపీటీసీ జలంధర్‌రెడ్డి, తహసీల్దార్ రహీముద్దిన్, ఎంపీడీవో సయ్యద్ అలీ, ఏవో శ్రీ కాంత్, అధికారులు వ్యవసాయశాఖాధికారులు ఉన్నారు.

మద్నూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రతీ రైతు సద్వినియోగం చేసుకోవాలని బిచ్కుంద ఏడీఏ కిషన్ అన్నారు. మద్నూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారారాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్‌గా నిర్వహించిన కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదర్శ రైతుల అనుభవాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్థానిక రైతులతో కలిసి అధికారులు, నాయకులు ఆసక్తిగా తిలకించారు. ఆధునీక సాంకేతికతను అనుసంధానం చేస్తూ, రైతుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో రైతు నేస్తం కార్యక్రమం చేపట్టిందన్నారు. తొలి విడతలో 110 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థ సమకూర్చడం జరిగిందని, దశల వారీగా ఉగాది నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 2601 రైతు వేదికలకు విస్తరించనున్నట్లు, ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రతి మంగళ, శుక్రవారాల్లో నిష్ణాతులైన వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులను సంప్రదించి, వారి సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వస్తే పరిష్కరిస్తారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మద్నూర్ వ్యవసాయాధికారి రాజు, మండల ప్రజాప్రతినిధులు, పీఏసీసీఎస్ ఛైర్మన్ శ్రీనివాస్ పటేల్, ఆత్మ కమిటిఛైర్మన్ గంగాధర్, గోపాల్, ఎఈవోలు ప్రియాంక, అనిల్, నాందేవ్ పాల్గొన్నారు.

పదోతరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

కామారెడ్డి రూరల్, మార్చి 6: మండలంలోని తిమ్మక్‌పల్లి ఉన్నత పాఠశాలలో, చిన్నమల్లారెడ్డి బాలికల ఉన్నత పాఠశాలలో విజయస్ఫూర్తితో పేరుతో విద్యార్థులకు హెల్పింగ్ బ్రిడ్జ్‌ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సంస్థ ప్రతనిధులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలంటే ఇష్టంతో కష్టపడి చదవాలని, మంచి లక్ష్యాన్ని నిర్ధేశించుకుని ముందుకు సాగితే మంచి స్థాయికి చేరుతారని అన్నారు. ఉపాధ్యాయుల యొక్క సహాయ సహకారాలతో ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశసేవలో భాగస్వామ్యులు కావాలని తెలిపారు. అనంతరం పరీక్షలకు సన్నద్ధం అయ్యే విధానాన్ని వివరిస్తు ఆత్మ విశ్వాసంతో, పట్టుదలతో, ప్రణాళికతో పరీక్షలకు సన్నద్ధం కావాలని, భయం లేకుండా పరీక్షలు రాసి 100శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ఆయా పాఠశాలలో సుజితకృష్ణకర్‌రావు, రమేష్, సీఆర్‌పీ చిరంజీవిలు పరీక్ష ప్యాడ్‌లను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు శ్యాంసుందర్‌రావు, కీర్తిమాలిని, మమత, నాగభూషణం, రాజేష్, కిరణ్, స్వప్నరెడ్డి, విజయ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయుడు రాజేష్

ఆన్‌లైన్ మోసాలపై అవగాహన

ఆర్మూర్‌టౌన్, మార్చి6: పట్టణంలోని సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు ఆన్‌లైన్ మోసాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్‌క్రైం డీఎస్పీ వేణుగోపాల్‌రెడ్డి, ఎస్‌హెచ్‌వో రవికుమార్‌లు మాట్లాడుతూ సైబర్ క్రైంలపై వివరించారు. ఇటీవల పలువురు మోసపోయిన సందర్భాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా సైబర్ క్రైంలకు మోసపోతే వెంటనే 1930కు కాల్ చేయాలని, సైబర్‌క్రైం వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. అనంతరం ఇటీవల జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ క్రీడల్లో క్యాప్టెన్‌గా వ్యవహరించి బంగారు పతకం సాధించిన అజ్మీర ఇందును శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవళిక, ప్రిన్సిపాల్ ధనవేణి, వైస్‌ప్రిన్సిపాల్ శరణ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఆలయంలో చోరీ

బోధన్ రూరల్, మార్చి 6: మండలంలోని సంగెంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం అర్ధరాత్రి చోరీకి పాల్పడ్డారు. దుండగలు గర్భగుడి తలుపులు పగులగొట్టి గొట్టివెంటి, శఠగోపం, హుండీని ధ్వంసం చేసి నగదుతో పాటు అమ్మవారి ఆభరణాలను ఎత్తుకెళ్లారని గ్రామస్థులు, భక్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిసరాలను పరిశీలించారు.

గొట్టిముక్కులలో సీసీ రోడ్డు పనుల ప్రారంభం

దోమకొండ, మార్చి 6: మండలంలోని గొట్టిముక్కుల గ్రామంలో సీసీ రోడ్డు పనులను జడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు గొట్టిముక్కులకు రూ. 10లక్షలు, లింగుపల్లి రూ.10లక్షలు, సంగమేశ్వర్ రూ.10లక్షలు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఆసాని జ్యోతి, మాల్లారెడ్డి, సీనియర్ నాయకులు రామస్వామిగౌడ్, బీసీ కార్పొరేషన్ మండలాధ్యక్షుడు మద్దుల సత్యనారాయణ, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసాని సంతోష్‌రెడ్డి, డి. భూపాల్‌రెడ్డి, సంజీవరెడ్డి, నత్తి సంజీవ్, గోపాల్‌రెడ్డి, ముదాం గంగయ్య, ఆసాని జీవన్‌రెడ్డి, బాపురెడ్డి, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



గొట్టిముక్కుల గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

రామారెడ్డి, మార్చి 6: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో బుధవారం వైద్యాధికారి సురేష్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు విద్యార్థినులకు పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. రక్తపరీక్షల నిమిత్తం టీహబ్‌కు రిఫర్‌చేశారు. పదోతరగతి పరీక్షలకుప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వనిత, పీహెచ్‌సీ సూపర్ వైజర్ భీమ్, శ్రీహరి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యసమాజ్‌లో సామూహిక మహాయజ్ఞం

బాన్సువాడ టౌన్, మార్చి 6: మహాశివరాత్రి సందర్భంగా పట్టణంలోని ఆర్యసమాజ్ మందిరంలో సామూహిక మహాయజ్ఞం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. యజ్ఞ కార్యక్రమంలో పాల్గొనదలచే వారు తమ పేర్లను ముందుగానే నమోదు చేయించాలని, మరిన్ని వివరాలకు ఆర్యసమాజ్ మందిర సభ్యులను సంప్రదించాలని కోరారు.

సీసీరోడ్డు పనుల ప్రారంభం

సదాశివనగర్, మార్చి 6: మండలంలోని ఉత్నూర్ గ్రామంలో సీసీరోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. గ్రామంలో రోడ్డు వ్యవస్థ బాలేదని ఎమ్మెల్యే మదన్‌మోహన్ దృష్టికి తీసుకెళ్లడంతో రూ.10లక్షల అభివృద్ధి నిధులను ఆయన మంజూరు చేశారు. అందులో భాగంగా బుధవారం రోడ్డు పనులను ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

భూ కబ్జా కేసులో మరొకరి రిమాండ్

కామారెడ్డిటౌన్, మార్చి 6: బెదిరించి భూమిని కబ్జా చేసిన, ప్రహరీకి ఉన్న సిమెంట్ ప్లేట్స్ తొలగించిన కేసులో మరొకరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు డీఎస్పీ నాగేశ్వర్ తెలిపారు. దేవునిపల్లికి చెందిన ఉరుదొండరవిని బుధవారం అరెస్ట్‌చేసి రిమాండ్ చేశామని, ఈ కేసులో ఐదుగురు రిమాండ్‌కు తరిలించినట్లు డీఎస్పీ తెలిపారు. ఇకపై ఎవరైన భూకబ్జాలకు పాల్పడిన,బెదిరించిన ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పురుషులతో సమానంగా మహిళల సేవలు

కామారెడ్డిటౌన్, మార్చి 6: మహిళా ఉద్యోగులు పురుష ఉద్యోగులతో సమానంగా సేవలందిస్తున్నారని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ సేవలందించిన మహిళా ఉద్యోగులను సన్మానించారు. మహిళలు ఇంటిని చక్కదిద్దినట్లే సమాజమార్పునకు దోహదపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

తెరుచుకున్న మాధవనగర్ రైల్వే గేటు

డిచ్‌పల్లి, మార్చి 6: బర్దిపూర్ శివారులో గల మాధవనగర్ రైల్వే బుధవారం సాయంత్రం ఎట్టకేలకు తెరుచుకుంది. ఆర్వోబీ పనుల కారణంగా 50రోజుల కింద ఈ మార్గం తాత్కలికంగా మూసివేసిన విషయం తెలిసిందే. తాత్కలికంగా అప్రోచ్‌రోడ్డు పూర్తిచేసిన అనంతరం గేట్లుతెరిచారు. సాయంత్రం నుంచి వాహనాలు రాకపోకలు ప్రారంభమయ్యాయి.

వంతెన నిర్మాణానికి శంకుస్థాపన

సిరికొండ, మార్చి6: మండలంలోని నర్సింగ్‌పల్లి, రాంసింగ్ తండా, మహి పాల్‌తండాలకు వెళ్లే మార్గంలో వంతెన నిర్మాణానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి బుధవారం రాత్రి శంకుస్థాపన చేశారు. నర్సింగ్ పల్లితండా వంతెన నిర్మాణానికి రూ.1కోటి 24 లక్షలు, రాంసింగ్‌తండా వంతెన నిర్మాణానికి రూ.1కోటి 93లక్షలు, మహిపాల్ తండాకు వెళ్లే వంతెనకు రూ.కోటి 20లక్షల నిధులు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే తెలిపారు. వీటిని నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికకల్లో ఇచ్చిన ఆరుగ్యారెంటీల్లో అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి, ఎర్రన్న, ముత్తన్న, బాల్‌రాజ్‌నాయక్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి	
ప్రియా 35	ఆపరేషన్ వాలెన్‌టైన్
దర్శన్	హనుమాన్
శాంతి	ఊరుపేరు భైరవకోన
ప్రియా 70	ఈగల్

బాన్సువాడ	
వెంకటేశ్వర	ఆపరేషన్ వాలెన్‌టైన్
మహేశ్వరి	గుడాచారి 111

చికెన్ ధరలు



రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	130	200	230
వెన్‌కాబ్(కిలో)	130	210	240

